# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 131 | బుధవారం 14, జనవరి 2026 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com





## మేడారం జాతరకు ప్రత్యేక యాప్!

**సచివాలయంలో ఆవిష్కరించిన మంత్రులు**

**మహా జాతరపై సమీక్ష సమావేశం**

**అధికారులకు కీలక సూచనలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఈ ఏడాది మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సీతక్క తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని వారు అధికారులను ఆదేశించారు. జనవరి 28 నుంచి 31 వరకు మూడు రోజుల పాటు మేడారం జాతర జరుగనుంది. ఈ నేపథ్యంలో మేడారం జాతర ఏర్పాట్లపై సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి ..మిగతా 2లో

## ఉగాది నాటికి టిమ్స్ హాస్పిటల్ ప్రారంభం



**వెయ్యి పడకలతో ఆధునిక వైద్య సేవలు**

**చివరి దశకు చేరుకున్న నిర్మాణం**

**మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ హాస్పిటల్‌ను ఉగాది నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం సనత్‌నగర్ టిమ్స్‌లో కొనసాగుతున్న పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హాస్పిటల్ భవన ..మిగతా 2లో

## వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**కేంద్ర మంత్రి బండి సంజయ్**





## శంకుస్థాపనలు మీవి.. పనులు మావి.!

**బీఆర్ఎస్ వైఫల్యాలపై గట్టి దాడి**

**కేటీఆర్ కు మున్సిపల్ 'సెమీఫైనల్' ఛాలెంజ్**

**కృష్ణా జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానం**




## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధం..

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఈసీ**

117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు ఎన్నికలు

రిజర్వేషన్ల ఖరారు అనంతరం నోటిఫికేషన్

ఎన్నికల నిర్వహణపై పురపాలకశాఖ కసరత్తు

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ ఏడాది తెలంగాణలో 117 మున్సిపాలిటీల మరియు 6 కార్పొరేషన్ల ఎన్నికలు జరగనుండగా, మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో హాజరు కావాల్సినవారుగా నమోదు అయ్యారు. ఈ ఓటర్లలో 25,62,369 మంది పురుషులు, 26,80,014 మంది మహిళలు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండటం ఒక ప్రత్యేక గమనార్హ అంశం. ఈ వివరాలు రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీల, కార్పొరేషన్ల ..మిగతా 3లో

## మీడియాపై సిట్ వేశారు సరే... మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?



**సీఎం, మంత్రి, ఓ ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు విచారణకు సిట్ వేసిన తెలంగాణ సర్కారు**

**తీవ్రస్థాయిలో స్పందించిన కేటీఆర్**

**పాలన వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడలని విమర్శ**

**కాంగ్రెస్ నేతల అవినీతి, కబ్జాలపై విచారణ ఏదని సూటి ప్రశ్న**

**మీడియా సంస్థలపై దర్యాప్తు పేరుతో వేధించడం సరికాదని హెచ్చరిక**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాలనాపరమైన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ప్రభుత్వం తరచూ కమిషన్‌లు, ప్రత్యేక దర్యాప్తు బృందాల (సిట్) పేరుతో 'అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు' ఆడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఒక మంత్రికి సంబంధించిన వార్తను ఉటంకించినందుకు మీడియా సంస్థలపై సిట్ వేయడాన్ని తప్పుబట్టిన కేటీఆర్, సొంత పార్టీ నేతలు చేసిన తీవ్రమైన ఆరోపణలపై మాత్రం ఎందుకు విచారణ జరపడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని చెబుతున్న పలు ఘటనలను కేటీఆర్ తన ప్రకటనలో ఏకరవు పెట్టారు. "ఒక మంత్రి పీఏ, రేవంత్ సహచరుడు కలిసి పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లు డిమాండ్ చేస్తే ..మిగతా 3లో

## బాబుకు రేవంత్ సంక్రాంతి గిఫ్ట్..

రాష్ట్రానికి చారిత్రక ద్రోహం

జలహక్కులకు మరణశాసనం

పీఎన్ లింకుకు ప్రభుత్వ పూర్తి సహకారం

విచారణార్హత లేని పిటిషన్ వేయడమే నిదర్శనం

బీఆర్ఎస్ రాజీ లేని పోరాటం

ఏపీకి మన నీటి హక్కులు ధారాదత్తం

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలకు సిద్ధమవుతాం

మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
విచారణ అర్హత లేని పిటిషన్ వేసి సీఎం రేవంత్‌రెడ్డి తన గురువైన చంద్రబాబుకు సంక్రాంతి గిఫ్ట్ ఇచ్చి తెలంగాణకు చారిత్రక ద్రోహం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. నిన్న సుప్రీంకోర్టులో తెలంగాణ ..మిగతా 2లో



## వీధికుక్కల నియంత్రణ బాధ్యత రాష్ట్రాలదే

**చర్యలు తీసుకోకపోతే భారీ జరిమానాలు**

**సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు**

**జంతు ప్రేమికులపై తీవ్ర అసహనం**

**మనుషుల ప్రాణాలకూ విలువ ఇవ్వాలని సూచన**


**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
దేశవ్యాప్తంగా వీధికుక్కల బెడద పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో స్పందించింది. వీధికుక్కల నియంత్రణలో రాష్ట్రాలు సరైన చర్యలు తీసుకోకపోతే భారీ జరిమానాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కుక్కల దాడుల వల్ల పిల్లలు లేదా పెద్దలు గాయపడినా, ప్రాణ నష్టం జరిగినా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలే పరిహారం చెల్లించాల్సి ఉంటుందని ..మిగతా 2లో

## ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రికార్డ్

ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

గతంలో 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించినట్లు వెల్లడి

రైతుల భాగస్వామ్యంతో రికార్డు సాధ్యమైందని వెల్లడి




## విజయ్ సినిమా విడుదలను కేంద్రం అడ్డుకుంటోంది...

**విజయ్ సినిమా చుట్టూ రాజకీయ దుమారం**

**తమిళనాడు పర్యటనలో రాహుల్ గాంధీ స్పందన**

**సీబీఎఫ్‌సీని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శ**

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విజయ్ పార్టీకి దగ్గరయ్యే ప్రయత్నమంటున్న విశ్లేషకులు**



## వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- **కేంద్ర మంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ మంగళవారం హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ప్రకృతితో ముడిపడి సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వీరభద్ర స్వామి చెడు ఆలోచనలు ఉన్నవారిలో మార్పు తీసుకురావగల దేవుడు అని కొనియాడారు. దేశం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఆలయ ఈవో కిషన్ రావు, ఇతర డైరెక్టర్లు మరియు భక్తులు పాల్గొన్నారు.
'వీబీ జీరామ్ జీ' పథకంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం ద్వారా ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని తెలిపారు. పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రం జోక్యం లేకుండా పథకం అమలు జరుగుతుందని, గతంలో కంటే అదనంగా రూ.17,000 కోట్లు ఈ పథకానికి మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రత్యేకంగా ఈ పథకానికి రూ.340 కోట్లు వనరులు కేటాయించనున్నారు. వ్యవసాయ సీజన్ సమయంలో పనులు జరుగకపోవడంతో కూలీలు అందుబాటులో ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

# శంకుస్థాపనలు మీవి.. పనులు మావి.!

- **బీఆర్ఎస్ వైఫల్యాలపై గట్టి దాడి**
- **కేటీఆర్ కు మున్సిపల్ 'సెమీఫైనల్' ఛాలెంజ్**
- **కృష్ణా జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానం**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
బీఆర్ఎస్ నాయకత్వంపై , గత ప్రభుత్వంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. మహబూబాబాద్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూనే, ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినప్పటికీ, ప్రతి రూపాయిని పొదుపు చేస్తూ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. "గత ప్రభుత్వం కేవలం శంకుస్థాపనలకే పరిమితమైంది తప్ప, పనుల కోసం నిధులు కేటాయించలేదు. కానీ మా ప్రజా ప్రభుత్వం మాటల కంటే చేతలకు ప్రాధాన్యత ఇస్తోంది" అని ఆయన స్పష్టం చేశారు.
పదేళ్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని ఆగమాగం చేశారని పొంగులేటి మండిపడ్డారు. కనీసం లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. "దశాబ్ద కాలంలో పేదలకు ఒక చిన్న ఇల్లు కూడా ఇవ్వలేని వారు, ఈరోజు మాట్లాడుతున్నారు. మేం పార్టీలతో సంబంధం లేకుండా, అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మిస్తున్నాం" అని ఆయన వివరించారు.
కేటీఆర్ చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. మాయ మాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన వారు, మళ్ళీ అధికారం కోసం పిచ్చి వేషాలు వేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్ అని అంటున్న కేటీఆర్ కు, "రా.. ఈ గేమ్ ఆడదాం" అంటూ బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.
గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజన అశాస్త్రీయంగా ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఒక్కో నియోజకవర్గం మూడు జిల్లాల్లో విస్తరించి ఉండటం వల్ల పరిపాలన పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల మధ్యే నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టబోమని మంత్రి తేల్చి చెప్పారు. చివరగా, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రికార్డ్

- **ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
- **గతంలో 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించినట్లు వెల్లడి**
- **రైతుల భాగస్వామ్యంతో రికార్డు సాధ్యమైందని వెల్లడి**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చారిత్రక మైలురాయిని అధిగమించిందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 202526 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించిందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించినట్లు వెల్లడించారు.
పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకాలని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ఈ దిగుబడికి రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామని ఆయన అన్నారు.

# మేడారం జాతరకు ప్రత్యేక యాప్!

మొదటిపేజీ తరువాయి
సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, గత జాతరకు సుమారు కోటిన్నర మంది భక్తులు హాజరుకాగా, ఈసారి ప్రభుత్వం రూ.150 కోట్ల నిధులు కేటాయించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుందని చెప్పారు. సమ్మక్క-సారలమ్మ జాతరను కుంభమేళాను మించి ఘనంగా నిర్వహించి తెలంగాణకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని అధికారులకు పిలుపునిచ్చారు. మౌలిక వసతులు, రహదారులు, పార్కింగ్, భద్రత, రవాణా, వైద్య సేవలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో దిశా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు స్పష్టమైన రూట్ మ్యాప్‌లు, అవసరమైన చోట వన్‌వే విధానం అమలు చేయాలని ఆదేశించారు.
పంచాయితీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతర ఏర్పాట్లకు రూ.150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణకు రూ.101 కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేశారని తెలిపారు. మొత్తం రూ.251 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. భక్తులకు సాఫీగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. శానిటేషన్, తాగునీరు, టాయిలెట్లు, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సీతక్క పేర్కొన్నారు. రోజుకు కనీసం 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన




కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, జాతర ఏర్పాట్లను ముఖ్యమంత్రి నిత్యం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రత్యేక యాప్ లేదా క్యూ ఆర్ కోడ్ రూపొందించి ప్రచారం చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ల వినియోగం, పార్కింగ్ ప్రాంతాల్లో తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మేడారం జాతర ఏర్పాట్ల పురోగతిపై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాతర కోసం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు ప్రధాన కార్యదర్శి ఆవిష్కరించారు.

## బాబుకు రేవంత్ సంక్రాంతి గిఫ్ట్..

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వం వేసిన పిటిషన్ డిస్మిస్ కావడం.. మళ్లీ సూట్ రూపంలో వస్తామని చెప్పడం అంటే ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్టేనని మండిపడ్డారు. అత్యున్నత ధర్మాసనం సాక్షిగా రేవంత్ ద్రోహపు బుద్ధి, నిజస్వరూపం బట్టబయలైందని, ఆయన ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేకి అనే విషయం తేటతెల్లమైందని ఆయన స్పష్టంచేశారు. ఈ మేరకు సోమవారం హరీశ్‌రావు మీడియాకు ఓ వీడియో విడుదల చేశారు.
నాడు పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం స్టే సాధించిందని.. ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హతలేని పిటిషన్ వేసిందని ఆరోపించారు. ఈమాత్రం దానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూటూ బూటు వేసుకొని ఢిల్లీ వెళ్లాలా? ఈ మాత్రం విషయం మీ సుప్రసిద్ధ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి తెలియదా?' అంటూ ప్రశ్నాస్త్రాలు సంధించారు.



**ముందునుంచీ ఏపీకి రేవంత్ దాసోహం**
సివిల్ సూట్ వేస్తామని చెప్పడం అంటే, పోలవరంనల్లమలసాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని హరీశ్‌రావు విమర్శించారు. ఏపీ, తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు వినడం అనేది ఇక ఏండ్లు గడిచినా ముగియని కథేనని స్పష్టంచేశారు. సుప్రీంలో వాదనలు వినేలోగా చంద్రబాబు ప్రభుత్వం నల్లమల పనులు పూర్తిచేసుకొని, తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ అప్పనంగా తరలించుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరంనల్లమల సాగర్ విషయంలో ముందునుంచీ రేవంత్ సర్కార్ ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తూ దాసోహమవుతున్నదని ఆరోపించారు.
**నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పోరు**
బీఆర్ఎస్ నిలదీస్తే బనకచర్లను అడ్డుకుంటాం, సుప్రీంకు వెళ్తాం అని నమ్మబలికిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే ద్రోహం చేశారని హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. 'పంచాయితీలు వద్దు.. న్యాయస్థానాలు వద్దు.. చర్చలతోనే పరిష్కరించుకుందాం అన్న రేవంత్‌రెడ్డి మాటల్లోని ఆంతర్యమేంటి? ఏపీకి గంపగుత్తగా తెలంగాణ నీటి హక్కులను అప్పజెప్పడమేనా? అంటూ సూటిగా ప్రశ్నించారు. కృష్ణా, గోదావరి నదులపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులను చంద్రబాబు, ఆంధ్రా ప్రభుత్వం నాడు అడుగడుగునా అడ్డుకున్నదని దుయ్యబట్టారు. చంద్రబాబుతో దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్‌ను తెలంగాణ సమాజం క్షమించబోదని తేల్చిచెప్పారు. గురుదక్షిణ కోసం రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే ప్రత్యేక తెలంగాణ సాధించిన బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోబోదని హరీశ్‌రావు ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ దుర్మార్గాన్ని ఎండగట్టి, నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## వీధికుక్కల నియంత్రణ బాధ్యత రాష్ట్రాలదే

మొదటిపేజీ తరువాయి
హెచ్చరించింది. వీధికుక్కల దాడులు పెరగడంతో రేబీస్ సహా ఇతర ప్రమాదకర వ్యాధుల ముప్పు పెరుగుతోందన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా విచారిస్తోంది.
విద్యాసంస్థలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, క్రీడా సముదాయాలు వంటి ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల నుంచి వీధికుక్కలను తొలగించాలని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాగ్ షెల్టర్లకు తరలించాలని గతంలోనే సుప్రీం కోర్టు అధికారులను ఆదేశించింది. మంగళవారం ఈ కేసును జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాలు నిర్లక్ష్యం చేస్తే కుక్కల దాడుల్లో బాధితులకు భారీ మొత్తంలో పరిహారం చెల్లించేలా ఆదేశిస్తామని స్పష్టం చేశారు. అలాగే వీధుల్లో కుక్కలకు ఆహారం పెట్టేవారు వాటిని తమ ఇళ్లలోనే పెంచుకుని అక్కడే తిండి పెట్టాలని వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేసిన ఘటనను ప్రస్తావించిన జస్టిస్, జంతు ప్రేమికులమని చెప్పుకునే సంస్థలు అప్పుడు ఎందుకు బాధ్యత తీసుకోలేదని ప్రశ్నించారు. మరోవైపు కుక్కలకు ఆహారం పెట్టేవారిపై వేధింపులు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇది శాంతిభద్రతల సమస్య అని పేర్కొంటూ, బాధితులు వ్యక్తిగతంగా కేసులు నమోదు చేసుకోవాలని సూచించింది. వీధుల్లో ఉన్న అన్ని కుక్కలను తొలగించాలని తాము ఎప్పుడూ ఆదేశించలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. యానిమల్ బర్త్ కంట్రోల్ నిబంధనల ప్రకారం చికిత్సకు అనర్హమైన కుక్కలను మాత్రమే షెల్టర్లకు తరలించాలని తెలిపింది. వీధికుక్కల సమస్యపై రాష్ట్రాలు వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు మరోసారి తేల్చిచెప్పింది.
జంతు ప్రేమికులు, సొసైటీలు సుప్రీం కోర్టు తీర్పుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. వీధికుక్కలను తొలగించడం వల్ల జంతువుల హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని, వీటికి సరైన సంరక్షణ, వైద్య సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అంటున్నారు. వీధికుక్కలపై ఇలా వ్యవహరించడం కంటే వాటికి శిక్షణ ఇచ్చి నియంత్రించడం ముఖ్యమని పేర్కొంటున్నారు.



## ఉగాది నాటికి టిమ్స్ హాస్పిటల్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
నిర్మాణం దాదాపు పూర్తయిందని, కొన్ని ఎలక్ట్రికల్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్ విభాగాలు, ఇతర అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు చివరి దశకు చేరుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఎంఆర్ఐ వంటి భారీ వైద్య యంత్రాల ఫిట్టింగ్ పూర్తయ్యిందని వెల్లడించారు.
ప్రచార ఆర్భాటం కంటే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నాటికి అన్ని విభాగాలతో పూర్తిస్థాయిలో ఆసుపత్రి సేవలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వెయ్యి పడకల సామర్థ్యంతో ఈ టిమ్స్ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. హృదయ వ్యాధులపై పరిశోధనలు కూడా ఇక్కడే నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అత్యాధునిక ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌ను కూడా ఈ హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని రకాల అవయవ మార్పిడి శస్త్రచికిత్సలకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీపై మంత్రి కీలక ప్రకటన చేశారు. గత రెండేళ్లలో సుమారు 10 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మరో 7 వేలకుపైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.



## విజయ్ సినిమా విడుదలను కేంద్రం అడ్డుకుంటోంది...

- **విజయ్ సినిమా చుట్టూ రాజకీయ దుమారం**
- **తమిళనాడు పర్యటనలో రాహుల్ గాంధీ స్పందన**
- **సీబీఎఫ్‌సీని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శ**
- **అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విజయ్ పార్టీకి దగ్గరయ్యే ప్రయత్నమంటున్న విశ్లేషకులు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ఎన్డీఏ, ఇండియా కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇదే సమయంలో నటుడు, టీవీకే అధినేత విజయ్ రాజకీయాల్లో కీలకంగా మారడంతో ఆయన పాత్రపై ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం ఏ కూటమిలోనూ చేరని విజయ్‌ను తమవైపు తిప్పుకునేందుకు పలు పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విజయ్ నటించిన 'జన నాయగన్' సినిమా విడుదల ఆగిపోవడం రాజకీయ దుమారం రేపింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా అనూహ్యంగా




వాయిదా పడటంపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కేంద్రం జోక్యం వల్లే సినిమా విడుదల నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తమిళ సంస్కృతిపై దాడి చేస్తోందని, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తమిళ ప్రజల గొంతును అణిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అయితే ఇలాంటి చర్యలతో కేంద్రం విజయం సాధించదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన ఇవ్వలేదు. 'జన నాయగన్' సినిమాలో రాజకీయ అంశాలు ఉండటంతోనే విడుదలకు ఆటంకం ఏర్పడిందనే ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా స్పష్టత లేకపోవడంతో అనేక ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. తమిళనాడు ఎన్నికల వేళ ఈ సినిమా రాజకీయంగా ప్రభావం చూపుతుందన్న అంచనాలతోనే విడుదల నిలిచిపోయిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ సినిమా అంశం ప్రస్తుతం తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



# చెత్తకుప్పలో దొరికిన 36 తులాల నగలు.. పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలు

- **చెన్నైలోని టీ నగర్ లో ఘటన**
- **ఆఫీసుకు పిలిపించుకుని సత్కరించిన సీఎం స్టాలిన్**
- **మహిళ నిజాయతీకి రూ. లక్ష బహుమతి**

**నేషనల్ బ్యూరో జనవరి 13(ప్రజాస్వరం):**

చెన్నైలోని టీ నగర్ లో రోడ్లు శుభ్రం చేస్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికురాలికి చెత్తకుప్పలో 36 తులాల బంగారు నగలు దొరికాయి. వెంటనే ఆమె ఆ నగల బ్యాగును తీసుకెళ్లి సమీపంలోని పోలీస్ స్టేషన్ లో అప్పగించి, వాటిని పోగొట్టుకున్న వారికి అందజేయాలని కోరింది. సోషల్ మీడియా ద్వారా ఈ విషయం తెలుసుకున్న సీఎం ఎంకే స్టాలిన్.. సదరు కార్మికురాలిని తన ఆఫీసుకు పిలిపించుకుని సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చుకుంటూ రూ.లక్ష బహుమతిగా అందించారు. వివరాల్లోకి వెళితే.. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (45) ఆదివారం ఎప్పటిలాగే విధుల్లో నిమగ్నమైంది. టీ నగర్ లోని ముపాతు అమ్మన్ కోయిల్ వీధిలో రోడ్లను శుభ్రం చేస్తోంది. మధ్యాహ్నానికి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది. ఈ క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న ఓ తోపుడు బండిపై ప్లాస్టిక్ బ్యాగ్ కనిపించింది. చుట్టూ ఎవరూ లేకపోవడంతో బహుశా అందులో చెత్త నింపి అక్కడ వదిలేసి వెళ్లారేమోనని భావించింది. దానిని చెత్తకుప్పలో పడేద్దామనుకుని, అసలు ఆ బ్యాగులో ఏముందో చూద్దామని అనుకుంది. బ్యాగు తెరచిచూడగా బంగారు నగలు కనిపించాయి. దీంతో అక్కడే కాసేపు ఎదురుచూసిన పద్మ.. ఆ నగల కోసం ఎవరూ రాకపోవడంతో బ్యాగును నేరుగా పాండీ బజార్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అప్పగించింది. పోలీసులు ఆ బ్యాగును పరిశీలించగా.. మొత్తం 36 తులాల బంగారు నగలు ఉన్నట్లు తేలింది. వాటి విలువ సుమారు రూ.45 లక్షలకు పైనే ఉంటుందని పోలీసులు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. రమేష్ అనే వ్యక్తి వాటిని పోగొట్టుకున్నట్లు గుర్తించారు. తన స్నేహితుడితో మాట్లాడుతున్న సమయంలో నగల బ్యాగును తోపుడు బండిపై పెట్టిన రమేష్.. తర్వాత బ్యాగును మరిచిపోయి వెళ్లినట్లు గుర్తించారు. ఆ నగలను కొన్న పత్రాలను పరిశీలించిన తర్వాత పోలీసులు వాటిని రమేష్‌కు అప్పగించారు.

**సీఎం స్టాలిన్ ప్రశంసలు..**

ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ముఖ్యమంత్రి స్టాలిన్ సోమవారం పద్మను సచివాలయానికి ఆహ్వానించి.. ఆమెను శాలువాతో సత్కరించారు. ఆమె నిజాయతీకి గుర్తింపుగా ప్రభుత్వం తరపున రూ. 1 లక్ష నగదు పురస్కారాన్ని అందజేశారు.

# డాక్టర్ మహమ్మద్ వాజిద్ డైరీ బహుకరణ.

**సంగారెడ్డి,జనవరి 13(ప్రజాస్వరం):**

నూతన సంవత్సరం సందర్భంగా నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ మహమ్మద్ వాజీద్ ఆధ్వర్యంలో పటాన్చెరువు ఎస్సై మహేశ్వర్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం,2026 డైరీ ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## పట్టణ సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో
# రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు

**ప్రజాస్వరం,జనవరి 13(ప్రజాస్వరం):**

సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో అరైవ్ అండ్ అలీవ్ ప్రోగ్రామ్ లో భాగంగా, పట్టణ సీఐ ఆధ్వర్యంలో వెల్టూర్ గ్రామంలో రోడ్ సేఫ్టీ కోసం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ, వెంకటేశం సదాశివపేట ఎమ్మార్వో, ఆర్టిసి కొంట్రోలర్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో పాటు సుమారు 150 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు మరియు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన క్రింది తెలిపిన జాగ్రతలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించబడింది.

1). మద్యం సేవించి వాహనం నడపకూడదు.
2) హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయకూడదు
3) రాంగ్ రూట్ లో వెళ్లకూడదు
4) సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు
5) రోడ్ పై స్టంట్స్ చేయకూడదు
6) అతివేగంగా వాహనం నడపకూడదు
7) లైన్ క్రాసింగ్ చేయకూడదు
8) లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయకూడదు
9) ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
10) ఇన్సూరెన్స్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి
11) మైనర్ లకు వాహనాలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదు.



# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధం..

**మొదటిపేజీ తరువాయి**


జనాభా ప్రొఫైల్ ను, అలాగే స్థానిక రాజకీయాల్లో మహిళా ఓటర్ల పాత్రను సూచిస్తున్నాయి. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉన్నట్లు నమోదయి, కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. మున్సిపాలిటీలలో ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఈ సంఖ్యలు తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల మధ్య ఓటర్ల విభజనలో ఉన్న తేడాలను ప్రతిబింబిస్తున్నాయి.

ఎన్నికల నిర్వహణలో రాష్ట్రంలోని పురపాలక శాఖ తీవ్రంగా కసరత్తు చేపట్టింది. ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్, వార్డు మరియు డివిజన్‌ల రిజర్వేషన్లను ఖరారు చేసిన తర్వాతే అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయబడుతుంది. రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేయడం అనేది ఎన్నికల మొత్తం పర్వంలో అత్యంత కీలకమైన దశ. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేయడం ద్వారా, వివిధ వర్గాల ప్రజలకు స్థానిక సంస్థల్లో సముచిత ప్రాతినిధ్యం లభించేలా చూడటమే ప్రధాన ఉద్దేశ్యం. రాష్ట్రంలో 117 మున్సిపాలిటీల, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు ఇప్పటికే రంగం సిద్ధమైందని అధికారులు తెలిపారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతే ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని షెడ్యూల్‌లను అధికారికంగా ప్రకటిస్తారు.

ఓటర్ల సంఖ్యల వివరాలు చూస్తే, రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది స్థానిక రాజకీయాల్లో మహిళా ఓటర్ల ప్రభావం పెరుగుతున్నట్టు సూచిస్తుంది. మున్సిపాలిటీలలో ఉన్న ఓటర్ల విభజనలోనూ పెద్ద తేడాలు ఉన్నాయి. నిజామాబాద్ కార్పొరేషన్, ఆదిలాబాద్ మున్సిపాలిటీ వంటి పెద్ద ఓటర్ల కేంద్రాలు రాజకీయంగా కీలక ప్రాధాన్యం పొందుతున్నాయి. మరోవైపు, కొత్తగూడెం కార్పొరేషన్, అమరచింత మున్సిపాలిటీ వంటి ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటం, అక్కడి స్థానిక రాజకీయాలలో తక్కువ ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

ప్రతీ మున్సిపాలిటీ, కార్పొరేషన్ యొక్క ఓటర్ల ప్రొఫైల్ ను పరిశీలించడం ద్వారా, స్థానిక రాజకీయ వ్యూహాలను రూపొందించడానికి పార్టీలు, అభ్యర్థులు ఉపయోగించగలరు. పురుష, మహిళ, ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్యల ఆధారంగా అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను మార్చుకుంటారు. ముఖ్యంగా మహిళా ఓటర్లకు ప్రత్యేక శ్రద్ధను ఇవ్వడం, స్థానిక సమస్యలపై అవగాహన పెంచడం, వారి సమస్యలను పరిష్కరించడంలో తమ నిబద్ధతను చూపడం, ఎన్నికల్లో విజయం సాధించడానికి కీలకంగా ఉంటుంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారుల కృషి విస్తృతంగా కొనసాగుతోంది. రిజర్వేషన్లను ఖరారు చేయడం, వార్డులు, డివిజన్లను సరిచూసుకోవడం, ఎన్నికలకు సంబంధించిన లాజిస్టిక్ ఏర్పాట్లు చేయడం వంటి కార్యకలాపాలు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్, వార్డు, డివిజన్ లో ఓటర్ల రిజిస్ట్రేషన్ సరిగా ఉందా, పాత, అనవసర రికార్డులు తొలగించబడ్డాయా, కొత్తవారి వివరాలు సరిగ్గా జోడించబడ్డాయా అనే విషయాలను సమగ్రంగా పరిశీలిస్తున్నారు.

ఎన్నికల సమయంలో జరిగే రిజర్వేషన్ల ప్రక్రియ కూడా ముఖ్యమైనది. ఇది స్థానిక వర్గాల ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం లభించేలా చూసే దశ.




రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాతే అధికారిక నోటిఫికేషన్ విడుదల చేస్తారు, తద్వారా అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని నమోదు చేసుకోవడానికి, ప్రచారం ప్రారంభించడానికి సిద్ధమవుతారు. రాష్ట్రంలో 117 మున్సిపాలిటీల, 6 కార్పొరేషన్ల ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిగా జరుగుతున్నాయి.

ఇవ్వబడిన ఓటర్ల సంఖ్యలు, రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల జనాభా నిర్మాణాన్ని, మహిళా ఓటర్ల శక్తిని, స్థానిక రాజకీయాల్లో వర్గాల ప్రాధాన్యతను తెలియజేస్తాయి. నిజామాబాద్, ఆదిలాబాద్, కొత్తగూడెం, అమరచింత మున్సిపాలిటీల ఓటర్ల సంఖ్యలు ప్రత్యేకంగా గమనించదగ్గవి. ఈ వివరాలు పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల వ్యూహాలను రూపొందించడానికి కీలకంగా ఉపయోగిస్తారు. మొత్తం రిజిస్ట్రేషన్, రిజర్వేషన్, నోటిఫికేషన్ ప్రక్రియలను సమయానికి పూర్తి చేయడం ద్వారా ఎన్నికలు సమర్థవంతంగా, న్యాయసంగతంగా, సరళమైన విధంగా నిర్వహించగలుగుతాయి.

ఈ విధంగా, తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి, రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తూనే ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం లభించడంతోపాటు, ప్రాంతీయ రాజకీయాలలో కొత్త గణాంకాలు, మార్పులు ప్రతిబింబించనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 117 మున్సిపాలిటీల, 6 కార్పొరేషన్ల స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధమైందని అధికారులు తెలియజేశారు, ప్రతి వర్గానికి తగిన ప్రాతినిధ్యం, మహిళా ఓటర్ల శక్తి, మరియు ట్రాన్స్‌జెండర్ ఓటర్లలోని భాగస్వామ్యం election results ని ప్రభావితం చేస్తుంది.

మొత్తం లెక్కల్లో, ఈ ఎన్నికలు తెలంగాణలో స్థానిక రాజకీయాలు, జనాభా ప్రాధాన్యతలు, మహిళా ఓటర్ల ప్రాధాన్యం, వర్గీయ ప్రతినిధ్యాలను ప్రతిబింబించే ప్రధాన సంఘటనగా నిలుస్తాయి. పునఃరాజ్యాంగ ప్రకారం ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్, వార్డు, డివిజన్ లో రిజర్వేషన్లు, ఓటర్ల లెక్కలు సరిగా నిర్వహించడం ద్వారా ప్రజలకు న్యాయ, సముచిత ప్రాతినిధ్యం కల్పించబడుతుంది.

# మీడియాపై సిట్ వేశారు సరే... మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?

**మొదటిపేజీ తరువాయి**

దానిపై సిట్ లేదు. ములుగు జిల్లాలో మంత్రి పీఏ ఇసుక దందాలో కోట్లు దండుకుంటే చర్యలు లేవు. రెవెన్యూ మంత్రి కుమారుడు వందల కోట్ల భూకబ్జాకు పాల్పడితే, కేసు పెట్టిన పోలీస్ అధికారి బదిలీ అయ్యారు కానీ, కబ్జాపై విచారణ లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.

అంతేకాకుండా, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓ కాంట్రాక్టర్‌ను రూ.8 కోట్ల కోసం బెదిరించారని, కస్తూర్బా గాంధీ పాఠశాలల బంకర్ బెడ్స్ కొనుగోలులో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని, లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ వివాదం, చీప్ లిక్కర్ కంపెనీలకు అక్రమ అనుమతులు వంటి అనేక స్కామ్‌లపై ప్రభుత్వం ఎందుకు సిట్ వేయలేదని ఆయన నిలదీశారు. యూనివర్సిటీ భూముల అమ్మకంలో భారీ మోసం జరిగిందని సుప్రీంకోర్టు కమిటీయే తేల్చినా విచారణ జరపకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

"అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఓ టీవీ ఛానెల్ వేసిన వార్తను కేవలం ఉటంకించినందుకు అనేక ఛానెళ్లపై, డిజిటల్ మీడియాపై సిట్ ఏర్పాటు చేశారు. అసలు వార్త వేసిన వారిని వదిలేసి, ఈ కొత్త డ్రామా ఎవరిని కాపాడటానికి? ఎవరిని వేటాడటానికి?" అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రశ్నించే మీడియా గొంతుకలపై వేధింపులు ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.



# వెంకటాపురం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సంగారెడ్డి,జనవరి 13(ప్రజాస్వరం):**

సదాశివపేట మండలం లో వెంకటాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు గ్రామ సర్పంచ్ ఓగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ సెల్ మండల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ దుర్గం బోయిని కృష్ణ సహాయ సహకారంతో పోటీలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా CDC చైర్మన్ రామ్ రెడ్డి , CI వెంకటేశం ,MRO బాలరాజు , ఆర్ఐ గంగాధర్ , ఆలయ అర్చకులు విజయ సారథి, అఖిలేష్ పాండే స్వామి, ముఖ్య అతిథులుగా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం , వార్డ్ మెంబర్లు సునీత, డి కుమార్. డి కల్పన, పి శ్రీనివాస రెడ్డి ,పి వెంకటేశం, డి పోచన్న, జి లక్ష్మణ్.ఎం సురేష్, జంజిరాల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.







# పేదల భూములు అక్రమిస్తున్న ముఠాలను కఠినంగా శిక్షించాలి

- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**

**సంగారెడ్డి,జనవరి 13(ప్రజాస్వరం):**

పేదల భూములు ఆక్రమిస్తున్న మూటలను బుకబ్జాదారులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని పేదల భూములు బుకబ్జాదారులనుండి కాపాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ డిమాన్డ్ చేశారు. పెద్ద కంజర్ల గ్రామంలో బీజేపీ నాయకులు రవీందర్ యాదవ్ పెద్దల ఆస్తి అయినాటివంటి ఆరు ఎకరాల భూమి సర్వే నెంబర్ 125/101./102 సర్వే నెంబర్ లలో గత 50 సంవత్సరాలనుండి కబ్జా లో ఉండటమే కాకుండా పాస్ బుక్ కల్గివుంది రైతు బందు కూడా తీసుకుంటున్నారని అలాంటి భూమిపై కబ్జాదారుల కన్నుపడి రాత్రికి రాత్రి గుండాలతో రాళ్లు పాతి కబ్జాచేయడానికి ప్రయత్నించగా రవీందర్ యాదవ్ కుటుంబ సభ్యులు అడ్డుకొని బీజేపీ నాయకులకు తెలుపగ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్త మండల అధ్యక్షులు వీరేశం ప్రధాన కార్యదర్శి సుధాకరరెడ్డి మొదలగు వారు స్థలం దగ్గరికి వెళ్లి కుటుంబసభ్యులకు మద్దత్తు ప్రకటించారు. కబ్జారాయుళ్లు పతిన రాళ్లు తొలగించారు. కబ్జారాయుల్లు వారు పతిన కడిలు రాళ్లు కంకర ఇసుక కలిచేసి వెళ్లిపోయారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు. మాట్లాడుతూ కబ్జారాయుల్లా పట్ల పోలీసులు కఠినంగా వ్యాహరించి కేసులు నమోదు చేసిబాధితులకు న్యాయంచేయాలనీ లేని పక్షంలో బీజేపీ తరపున బుకబ్జాలకు పాల్పడుతున్నారని గుర్తించి శిక్షించాలని బీజేపీ ఆధ్వర్యంలో కార్యచరణ రోపొందించి కార్యాచరణ కార్యక్రమం ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు అదేల్లి రవీందర్ పటాన్చెరు అసెంబ్లీ కన్వినర్ శ్రీనివాస్ గుప్త మండల బీజేపీ అధ్యక్షులు వీరేశం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.



# నాచారం గుట్ట ఆలయ ఈఓగా రంగాచారి

**తూప్రాన్ జనవరి 13 (ప్రజా స్వరం) :**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బెల్లంకొండ రంగాచారి తేదీ 12.1.2026 సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం న్యాగంజ్ మహబూబ్ నగర్ జిల్లా నందు కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇతనికి వర్కింగ్ ఆర్డర్ ప్రకారం నాచారం దేవాలయాన్నికి ఇవ్వడం జరిగింది రంగా చారి సీనియర్




అసిస్టెంట్ గా విధులు నిర్వహించి బదిలీ అయ్యి వెళ్లారు తిరిగి నాచారం గుట్ట EO గా వచ్చారు.

# తూప్రాన్ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**తూప్రాన్ జనవరి 13 (ప్రజా స్వరం ) :**

తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం నుండి మెదక్ జిల్లా ఎలక్షన్ అథారిటీ & జిల్లా కలెక్టర్‌కు పంపిన 16వార్డుల ఎన్నికల పోలింగ్ కేంద్రల జాబితా విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్... జనవరి 13, 2026 తూప్రాన్ మున్సిపాలిటీలోని 16 వార్డులకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ (29122025) నుండి వచ్చిన నోటిఫికేషన్లు మరియు సి & డిఎమ్ఎ, టిజి, ఆదేశాలు. మున్సిపల్ కమిషనర్ 13.01.2026న మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం మరియు రెవెన్యూ డివిజన



ల్ కార్యాలయం, తూప్రాన్ లో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ఉంచడం జరిగింది అని కమిషనర్ వెల్లడించారు

# రోడ్డు భద్రతా మాసోత్సవం




- **"అరైవ్ అలైవ్"పై అవగాహన**

**తూప్రాన్ జనవరి 13 (ప్రజా స్వరం) :**

తూప్రాన్ రోడ్డు భద్రత మాసం పురస్కరించుకొని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ రంగ కృష్ణ గారు, తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు జ్యోతి గారు మరియు యాదగిరి గారులతో కలిసి తూప్రాన్ పట్టణంలో "అరైవ్ అలైవ్" అనే రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం నివారించాల్సిన అవసరం వంటి ముఖ్య అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం, కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కొన్ని రోడ్డు ప్రమాదాల బాధితులు తమ వ్యక్తిగత అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాలు, మానసిక వేదనలను ప్రజలతో పంచుకుని, రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో తెలియజేశారు. వారి అనుభవాలు ప్రజలపై గాఢమైన ప్రభావం చూపాయని పోలీసులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు రోడ్డు భద్రతపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకునే విధంగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు.

# బొరిగాంలో ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 13 (ప్రజాస్వరం) :**

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని బొరిగాం గ్రామంలో బొరిగాం ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) సీజన్4 క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. గ్రామ యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు. మంగళవారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎంపిటిసి అభ్యర్థి రాథోడ్ ఫుల్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ ఉందని, ఇలాంటి టోర్నమెంట్లు ఆ ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు పవర్ మున్నా మహారాజ్, ఉప సర్పంచ్ సంగీత భాయ్, కరోబరి దేవిదాస్, డవ్ సోహన్ మహారాజ్, గేరియా సుదరసింగ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. బీపీఎల్ సీజన్4 మ్యాచ్‌లతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



# మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం



- **గడ్డపోతారం మున్సిపాలిటీ నాయకులతో విస్తృత సమావేశం**

**గడ్డ పోతారం, జనవరి 13(ప్రజా స్వరం) :**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కార్యాలయంలో జరిగింది. సమావేశంలో మాట్లాడిన శంబిపూర్ రాజు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణ పాటిస్తూ పని చేసి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పట్టినట్లు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి అధికంగా సర్పంచులు గెలవడం పార్టీ బలం స్పష్టంగా చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుతో మరింత ఘన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేసి, సమష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్‌ను విజయ దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గడ్డపోతారం మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి సహకరించేందుకు హామీ ఇచ్చారు.

# ప్రజాబాట పట్టిన విద్యుత్ అధికారులు

**చిన్న శంకరంపేట, జనవరి 13 ( ప్రజాస్వరం) :**

గ్రామాలలో విద్యుత్ సమస్యలు తీర్చేందుకు ప్రజా బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారంలో మూడు రోజులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తామని, దక్షిణ తెలంగాణ విద్యుత్ శాఖ రూరల్ జోనల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు, చిన్న శంకరంపేట మండలం జంగా రాయి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో విద్యుత్ సమస్యలపై గ్రామస్తులతో మాట్లాడి తెలుసుకున్నారు ప్రభుత్వం పంపిణీ చేసిన నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్ కార్డులను రైతులకు, 200 యూనిట్లు ఉచితంగా పొందుతున్న లబ్ధిదారులకు అందజేశారు, అనంతరం లబ్ధిదారులకు గృహ జ్యోతి బాండ్‌లను అందజేశారు, ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన విద్యుత్ శాఖ అధికారులను స్థానిక సర్పంచ్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి శాలువాలతో సన్మానించారు, సందర్భంగా స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆరు గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా గ్రామాలలో 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని లబ్ధిదారులకు గృహ జ్యోతి బాండ్లను అందించడం జరిగిందని గ్రామంలో ఉన్న పలు విద్యుత్ సమస్యలను ఆయన అధికారుల వివరించారు, గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేరుస్తానని ఆయన తెలిపారు, చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా పర్యటించి విద్యుత్ సంస్థ తెలుసుకోవడం జరిగిందని పాత విద్యుత్



స్తంభాలాట తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తామని వైర్లు వేలాడుతున్న మరి మనిషికి తగిలేట్టు ఉన్నటువంటి సరి చేయడం జరుగుతుందని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తో పాటు మెదక్ జిల్లా ఎస్ ఇ నారాయణ నాయక్, ఏడి మోహన్ బాబు, డి ఈ రామేశ్వర స్వామి, ఏఈ దినాకర్ బాబు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి గ్రీటింగ్ కార్డుల పంపిణీ



**తూప్రాన్ జనవరి 13 (ప్రజాస్వరం) :**

తూప్రాన్ మండలంలోని గ్రామాల లో గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ వితరణకు సంబంధించి కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేరుతో సంక్రాంతి పురస్కారాన్ని జారీ అయిన గృహజ్యోతి గ్రిటింగ్ కార్డులను విద్యుత్ శాఖ అధికారులు పంపిణీ చేశారు. తూప్రాన్ పట్టణంలో సోమవారం డీ గురుతుంతరాజు ఏడీఎల్ శ్రీనివాస్ ఏ ఈ వెంకటేశ్వర్లు తదితర విద్యుత్ అధికారులు, సిబ్బంది లబ్ధిదారులకు గృహజ్యోతి కార్డులను పంపిణీ చేశారు. ఏఈ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో లైన్ మెన్స్ ద్వారా గ్రిటింగ్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ ఉచిత కరెంట్ సదుపాయాన్ని పొందుతున్న రైతులకు కూడా గ్రిటింగ్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గృహజ్యోతి పథకం వివరాలు మండలంలో గృహజ్యోతి పథకం కింద 7695 ఇళ్లకు లబ్ధికలుగుతుందని, అలాగే 6312 వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత కరెంట్ అందుతుందన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన ప్రతిజ్ఞ




**తూప్రాన్, జనవరి 13 (ప్రజాస్వరం) :**

రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మంగళవారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో, పోలీస్ సిబ్బందితో కలిసి కుచారం గ్రామ రైతు వేదికలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అలాగే కుచారం ఎక్స్ రోడ్ ప్రమాదాలకు గురయ్యే ప్రాంతం (Accident Prone Area) కావడంతో, ఈ సమస్యను ఇప్పటికే మెదక్ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా సమావేశాల్లో ప్రస్తావించిన విషయాన్ని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ప్రమాదాల నివారణ కోసం వీలైనంత త్వరగా మిడియన్‌ను మూసివేయాలని మరియు ఇండస్ట్రియల్ రోడ్డుకు సర్వీస్ రోడ్డును విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదు వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహనకలిపించడం జరిగింది.

## కార్మికుడి కుటుంబానికి అండగా

# ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, జనవరి 13(ప్రజా స్వరం) :**

పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం అందేలా చేశారు. బొల్లారం డివిజన్ పరిధిలోని రాణే డై కాస్టింగ్ పరిశ్రమలో రెండు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో కార్మికుడు కృష్ణ సింగ్ మృతి చెందాడు. యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమైందని, కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. దీనికి అనుగుణంగా పరిశ్రమ యాజమాన్యం 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేందుకు అంగీకరించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మృతుడి కుటుంబ సభ్యులకు 15 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. మిగతా 5 లక్షల రూపాయలు త్వరలో అందజేయనున్నట్లు యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా నిరంతర భద్రతా పరిశీలనలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సంజయ్ సింగ్, సునీల్ సింగ్, ప్రిన్స్, టీంకు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




- **న్యాయవాది పంద్రం శంకర్**

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 13 (ప్రజాస్వరం) :**

ఎస్బిఐ సౌజన్యంతో వీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్నాపూర్ గ్రామపంచాయతిలో ఆర్థిక అక్షరస్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా ఈకార్యక్రమనికి హాజరైన న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ ప్రజలు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో సైబర్ నేరాలు బ్యాంకు అకౌంట్ లో డబ్బులు ఉండి చాలా సంవత్సరాల నుండి చనిపోయి ఇరేగ్లర్ అకౌంట్ బ్యాంకు ఇన్సూరెన్స్ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలు ప్రజలకు అందిస్తున్న కార్యక్రమల గురించి వివరిస్తూ ఫోన్ వాట్సాప్ లలో వచ్చే మెసేజ్ ల గురించి అప్రమత్తం గా ఉండాలని వివరించడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రామపంచాయతి సర్పంచ్ పంద్రం సుగుణ వీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రసాద్ రాంకిషన్ జైతు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత పాటిస్తాం.. ప్రమాదాలు నిర్మూలిస్తాం



**మాసాయిపేట (ప్రజాస్వరం) :**

రోడ్డు భద్రతా పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలు నిర్మూలిద్దామని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మాసాయిపేటలోని రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ స్థానికులచే ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటిస్తామని, నియమాల ఉల్లంఘన చేయమని, ఉల్లంఘించిన వారి సమాచారం అందిస్తామని ప్రమాణం చేయించారు.

## సంతోషాల సంక్రాంతి పండుగ



అందమైన రంగవల్లులతో లోగిళ్ళు
భోగి మంటల చిటపటలు
సంక్రాంతి పండుగ తెచ్చింది సంబరం
సంతోషాన్ని ఇచ్చేది సంక్రాంతి!!

అందరినీ ఒక్కటి చేసే పండుగ
రంగు రంగుల గాలిపటాల సోయగాలు
ఆకాశాన్నంటే గాలిపటాల సందడి
మకర సంక్రాంతి మరపురాని రోజులు!!

కొత్త వెలుగులు నింపే సంక్రాంతి
పిండి వంటలతో పసందైన పండగ
ముగ్గులతో మురిపించే పండుగ
ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే
పండుగ!!

బసవన్నల సుందర నాట్యం
పల్లె సీమల పచ్చని పైరులు అందం
గుమ్మాలలో మామిళ్ళ తోరణం
పిండి వంటలతో ఘుమ ఘుమల
సంక్రాంతి!!

రచన : దేవులపల్లి రమేశ్
మహాత్మా జ్యోతిబాపూలే
గురుకుల పాఠశాల
తెలుగు అతిథి ఉపాధ్యాయుడు.

## ఇచ్చోడ ఇండోర్ బాడ్మింటన్ కోర్టుకు రూ.2 లక్షల నిధులు

- **కోర్టును ఇచ్చోడ సర్పంచ్ జలైజాకుతో కలిసి ప్రారంభించిన ఆడే గజేందర్**



**ఆదిలాబాద్ జిల్లా జనవరి 13 (ప్రజాస్వరం) :**

ఇచ్చోడ పట్టణ కేంద్రంలో ఉన్న ఇండోర్ బాడ్మింటన్ కోర్టుకు రూ.2 లక్షల నిధులు మంజూరు చేసి, ఆధునిక సౌకర్యాలతో కోర్టు రూపురేఖలు మార్చిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారికి ఇచ్చోడ బాడ్మింటన్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఈ సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుండి బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఆటగాళ్లకు అనుకూలంగా కోర్టులో అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయడం జరిగింది నిర్వాహకులు తెలిపారు. కోర్టు ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడిన ఆడే గజేందర్ గారు, "క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెరుగుతుంది యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలకు ప్రోత్సాహం అవసరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సర్పంచ్ జలైజాకు, బోరిగాం సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ జాహిద్ మొహియుద్దీన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ రషీద్,యండి సద్దాం, కపిల్ దేవ్,ఆశన్న,షేక్ మహబూబ్,ఖాజా భాయ్, షఫీ ,భూచన్న,శంషోద్దిన్, మౌలానా, రాం లక్ష్మణ్ మరియు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## అమీన్‌పూర్ సర్కిల్‌లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం




**అమీన్ పూర్, జనవరి 13(ప్రజా స్వరం) :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ సర్కిల్ ఉప కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ పర్యటించారు. అమీన్‌పూర్, బీరంగూడ, ఆర్‌సీ పురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లతో పాటు పరిసర కాలనీల్లో పాత పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించే "సామూహిక ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం" ఈ నెల 13 తేదీ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అట్టి వ్యర్థాలను వార్డు కార్యాలయాలకు అందజేయాలని సమాచారం ఇచ్చారు. పరిశుభ్రతలో భాగంగా ప్రతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఉప కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటరమణ, ఏఈ తిరుమలేష్, సిబ్బంది, కాలనీ నివాసులు పాల్గొన్నారు.



## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**జవహర్ నగర్, జనవరి 13, (ప్రజాస్వరం) :**

వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దమ్మైగూడ చౌరస్తాలో ముఖ్యమంత్రి, డిజిపి ఆదేశాల మేరకు ఎరైవ్ ఎలైవ్ క్యాంపెనింగ్-2026 రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన, ప్రతిజ్ఞ నిర్వహించిన అనంతరం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, హెల్మెట్ స్ట్రాప్ సరిగా బిగించుకోవాలని,మద్యం సేవించి వాహనం నడపకూడదని,నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,రోడ్డు నియమాలను పాటించడం ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చని వివరించారు.అలాగే, రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, తమ కుటుంబాలను సురక్షితంగా కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జవహర్ నగర్ సిఐ సైదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరులో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలి



**తూప్రాన్, జనవరి 13 (ప్రజాస్వరం) :**

తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికల బిఆర్ఎస్ గుర్తుతోకారు ఉన్న అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని గజ్వేల్ టిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ లోని 16 వార్డులకు 60 మందిఅభ్యర్థులు పోటీలో ఉన్నారని వారిని పరిశీలించి మాజీ మంత్రి హరీష్ రావు బీ.ఫామ్ లు ఇస్తారని బిఫారం వచ్చిన అభ్యర్థులనే పార్టీ కార్యకర్తలు ప్రచారం చేసిన గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన అన్నారు ఈ సమావేశంలో తూప్రాన్ మున్సిపల్ ఇన్చార్జిగా వేణుగోపాల్ రెడ్డి తో పాటు గొర్రె వెంకట్ రెడ్డి ,హరికృష్ణ ,బాబుల్ రెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి ,మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్ ,సత్య లింగం,రఘుపతి,మల్లేష్ ,వెంకటేష్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు బొడ్డు రమ్య సీనియర్ నాయకులు చక్రవర్తి ,సామల అశోక్, సత్తార్ ,నాగరాజ్ ,మన్నే శ్రీనివాస్ ,చంద్రశేఖర్ ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- **విజేతలకు బహుమతులు అందజేసిన శ్రీనివాస్**

**మేడ్చల్ (ప్రజాస్వరం) :**

గుండ్లపోచంపల్లి 299 డివిజన్ లో సంక్రాతి పండగ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ మరియు మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జంగిటి మమత గారి ఆధ్వర్యంలో ముగ్గులపోటిలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాజీ కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా గుండ్లపోచంపల్లి మున్సిపల్ లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని శ్రీనివాస్ తెలిపారు, మహిళలు ఎంతో ఇష్టం జరుపుకొనే గొప్ప పండగ ఈ సంక్రాంతి పండుగ అని అన్నారు, మహిళలు పోటాపోటిగ వచ్చి వారిలో ఉన్న గొప్ప కళాకారులను బయటకు తీసుకువచ్చే అద్భుతమైన అవకాశం అని కూడా ఆయన అన్నారు. మహిళలందరూ ఈ ముగ్గుల పోటీలో పాల్గొనడం చాలా సంతోషమని క శ్రీనివాస్ అన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ముగ్గులపోటీలో మొదటి బహుమతి మౌనిక , ద్వితీయ బహుమతి శిరీష ,తృతీయ బహుమతి భాగ్య లు గెలుపొందారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ మరియు గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్ చేతులమీదుగా బహుమతులు అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పులిగిల్ల రాజేశ్వర్, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, మాజీ ఉపసర్పంచ్ చిల్ల వెంకటేష్, సాయిపేట మల్లేష్, కృష్ణారెడ్డి, కావలి భాస్కర్, గుండ్లపోచంపల్లి 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, మలిగే కిషన్, షబ్బీర్,చిల్ల సాయికుమార్,అబ్రర్ ఖాన్, వడ్డే ప్రవీణ్, మహిళలు పాల్గొన్నారు.



# జవహర్‌నగర్‌లో బీజేపీ బస్తీ బాట



**జవహర్ నగర్, జనవరి 13, (ప్రజాస్వరం) :**

జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని గబ్బిలాల పేట బస్తీలో మంగళవారం బిజెపి నాయకులు బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీలోని పలు ప్రాంతాలలో రోడ్లపై మురుగు నీరు నిలిచిపోవడంతో నడిచే పరిస్థితి కూడా లేకుండా మారింది. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ప్రజలు జీవనం కొనసాగించాల్సి రావడం బాధాకరం. ఎన్ని ప్రభుత్వాలు మారినా గబ్బిలాల పేట ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడు కనిపించడం లేదు. గతంలో మాజీ మంత్రి మల్లారెడ్డి "జవహర్ నగర్ నా గుండెకాయ" అని చెప్పిన మాటలు ఫోటోలు, ప్రచారానికే పరిమితమయ్యాయి. వాస్తవ పరిస్థితి చూస్తే జవ హర్ నగర్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కాంగ్రెస్ పాలనలో ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచినా, ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ రాష్ట్ర అధికారంలోకి రాగానే జవహర్ నగర్‌లోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన హామీలు, ముఖ్యమంత్రి అయ్యాక ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు అమలుకాలేదు. కాంగ్రెస్ నాయకుల మాటలు కోట్లలో ఉన్నప్పటికీ, గబ్బిలాల పేట ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. తక్షణమే ఈ ప్రాంతంలోని పారిశుధ్య సమస్యలను పరిష్కరించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఉత్తరశాఖ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు, ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్ ,రాష్ట్ర నాయకులు మైపాల్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి, ఉపాధ్యక్షులు రఘురాం చారి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి చందు, సీనియర్ నాయకులు గిరి, కత్తుల వెంకన్న మల్లికార్జున్ గౌడ్, శ్రీధర్ ఆంజనేయులు చారి రామకృష్ణ, ప్రవీణ్, విష్ణువర్ధన్, మల్లేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


# ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను త్వరితగతిన నిర్మించాలి

- **కలెక్టర్ రాహుల్ రాజ్**

**రామాయంపేట. జనవరి.13(ప్రజాస్వరం ) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ గ్రేటర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..జిల్లాలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రజని కుమారి ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సి సెల్ మండల ఉపాధ్యక్షులుగా కందరి చిన్న బాబు

**నార్సింగి, జనవరి 13 ( ప్రజా స్వరం ) :**

నార్సింగ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ ఆధ్వర్యంలో మండల ఎస్సీ సెల్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా కందరి చిన్నబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ చేతుల మీదుగా కందరి చిన్న బాబు కు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిన్న బాబు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ఉపాధ్యక్షుడు బాబు కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ ఏ పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు సహకారంతో అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు సుధాకర్, వార్డు సభ్యుడు ఆటో జానీ, శేరిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షడు శ్రీరామ్ భరత్, నాయకులు తాళ్ళ చిన్న కృష్ణా గౌడ్, జహీర్, చెప్యాల వెంకటేశం, రవీందర్, మోతీలాల్, బాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి



**శివ్వంపేట, జనవరి 13 (ప్రజాస్వరం) :**

ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై మధుకర్ రెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం దొంతిలో మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని వివరించారు. అంతకు ముందు నీరుడి బాబు గ్రామానికి ఇచ్చిన మాట కోసమే గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, 9వ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సొంత ఖర్చుతో బోరుబావిని వేయించారు. మంగళవారం వార్డు మెంబర్ పిట్ల కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ బోరుకు మోటార్ బిగించి, నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, సర్పంచ్ మౌనికమురళి, వార్డు సభ్యులు పిట్ల కృష్ణ, ఆనంద్, దయానంద్, నవనీత నర్సిములు, స్వామి, సంతోషరమేష్, రాములు, జ్యోతి శ్రీకాంత్, మమత బిక్షపతి పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా అనిల్



- **మెదక్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక**

**మెదక్, జనవరి 13 (ప్రజా స్వరం) :**

మెదక్ మండల ఉప సర్పంచ్ ల నూతన కార్యవరాన్ని మంగళ వారం మెదక్ లో ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ ల ఫోరం నూతన వెలమకన్నె అనిల్, గౌరవ అధ్యక్షుడిగా కృష్ణ, ఉపాధ్యక్షులుగా సిద్దిరాములు, స్వాతి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, కార్యదర్శిగా కేతావత్ అనిత, కోశాధికారిగా వెంకటేశ్, సలహాదారులుగా దుర్గయ్య, పద్మ, శ్రీశైలం, చందర్ లను ఎన్నుకున్నారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- **ఆమ్ ఆద్మీ పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమారాణి**

**హత్నూర, జనవరి 13 ( ప్రజా స్వరం ) :**



జిల్లా ప్రజలకు సంగారెడ్డి జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమారాణి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు.యువకులు,విద్యార్థులు గాలి పటాలు ఎగురవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.గాలి పటాలు ఎగురవేసేటప్పుడు పెద్ద పెద్ద బిల్డింగులు,గోడల అంచుల వంటి ప్రమాదకర ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు.విద్యుత్ వైర్లలో చిక్కు కున్న గాలి పటాలను తీయడానికి ప్రయత్నం చేయరాదని ఆమె సూచించారు. పక్షులకు, పాదాచారులకు, ఇతరులకు, హాని జరగకుండా సురక్షితమైన ప్రదేశాలలో మాత్రమే గాలి పటాలు ఎగురవేయాలన్నారు.కావున తల్లితండ్రులు విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని,సూచనలు చేయాలన్నారు.అదేవిధంగా చైనా మాంజా ను ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది కావున చైనా మాంజా ను వాడవద్దన్నారు.సురక్షితమైన మంజా ను మాత్రమే వాడాలని ఆమె తెలిపారు.విద్యుత్ వేర్లు ట్రాన్స్ ఫార్మర్ల సమీపంలో కాకుండా ప్రశాంతమైన వాతావరణం కలిగి ఉండే మైదానంలోనే గాలి పటాలు ఎగురవేయాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణ క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరం

- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**

**మెదక్ జనవరి 13 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు నిర్ణయమని సరికాదని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటన లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొందర పాటు వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జిల్లా ల పునర్ వ్యవస్థీకరణ పై ఆల్ పార్టీ మీటింగ్‌పబ్లిక్ హియరింగ్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలతో శాస్త్రీయంగా ముందుకెళ్లాలని హితవు పలికారు. దీని పైన ప్రజాస్వామ్య పద్ధతి లో నిర్ణయం తీసుకోవాలని, జిల్లాల పునర్వ్యవస్థీకరణ లాంటి కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రజలు పాల్గొనకుండా కేవలం ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే నేటి ప్రజా సమస్యలకు మూలమని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లాల విభజన అశాస్త్రీయంగా, ఆలోచనలేమితో జరగడం వల్ల కొన్ని జిల్లాల్లో ఒకే శాసనసభ నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల్లో కలిశాయని అన్నారు. దీని ఫలితంగా పరిపాలనలో గందరగోళం, అభివృద్ధి పనుల్లో ఆలస్యం, ప్రజలు చిన్న పనులకే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు. ప్రస్తుతం సమస్యలున్న మండలాలు, డివిజన్లు, జిల్లాలపై ఫీల్డ్ లెవెల్ స్టడీ చేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష తప్పనిసరిగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కేవలం జిల్లాల "కుదింపు-విస్తరణ" పేరుతో రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం సబబుకాదని తెలిపారు. బిజెపి ప్రజల సౌలభ్యం, పరిపాలన సౌలభ్యంగా జరగాలనే లక్ష్యంగా పనిచేస్తుందని, జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరిగితే శాస్త్రీయంగా, ప్రజల అభిప్రాయాలతో, అన్ని పార్టీల నిర్ణయాలు తీసుకొని ప్రజాసమ్మతితో జరగాలి అన్నదే బీజేపీ డిమాండ్ అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

# రైతులను మోసం చేసిన ప్రభుత్వం

**మాసాయిపేట , (ప్రజాస్వరం ) :**



సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, కొద్దిమందికే వేసి మిగతా రైతులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మండిపడ్డారు. పత్రికా ప్రకటనలకే పరిమితమైన రుణమాఫీ, క్షేత్రస్థాయిలో చాలామంది ఖాతాల్లో జమ కాలేదని విమర్శించారు. కనీసం రోజుకు 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైతుల సమస్యలపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీలో రెండు కోట్ల అవినీతి




**రామాయంపేట, జనవరి13 (ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో రెండు కోట్ల అవినీతి జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆరోపించారు. మెదక్ జిల్లా రామాయంపేట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కమిషనర్ దేవేందర్ రెండు కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డారని మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆరోపించారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి జిల్లా అధికారుల సహకారం, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. బ్లీచింగ్ పౌడర్, చెత్తబుట్టల కొనుగోలు, మొక్కలు కొనుగోలు, రోజువారి వాహనాల డీజిల్ అవినీతి అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. గతంలో ఉన్న చెత్త బుట్టలు తోపాటు మరి 12600 చెత్త బుట్టలు కొనుగోలు చేశారని తప్పుడు పత్రాలు చూపిస్తున్నట్టు ఆరోపించారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు, అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో బంద్ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# కొత్తూరులో ఘనంగా ముగ్గుల పోటీలు







- **సంస్కృతి సంప్రదాయాలను చాటేలా వైవిధ్య రూపాల్లో ముగ్గులు వేసిన మహిళలు**

**గజ్వేల్,ములుగు జనవరి 13 (ప్రజాస్వరం):**

మండలం లోని కొత్తూరు ముగ్గుల పోటీలు చూస్తే భీమవరంలో ఉన్నట్లుగా తలపిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. సంక్రాంతి సంప్రదాయాలు చాటేలా విభిన్న రూపాల్లో రంగు రంగుల ముగ్గులు వేశారు మహిళలు. మహిళలను ప్రోత్సహించి ఇంత గొప్ప పోటీలను నిర్వహించిన సర్పంచ్ గాడిలా సరిత గోవర్ధన్ అభినందించారు గ్రామస్తులు. ములుగు మండలం కొత్తూరులో మంగళవారం సంక్రాంతి పండగ సంబరాలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు గ్రామంలోని మహిళలు, యువతులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున తరలివచ్చి వైవిధ్య రూపాల్లో ముగ్గులు వేశారు. దీంతో వీధులు ఈరోజే సంక్రాంతినీ పండుగను తలపించాయి. కాగా మన సంక్రాంతి ,సంప్రదాయాలు చాటే విధంగా ముగ్గులు వేసిన యువతి గాడిలా నవ్య కి మొదటి బహుమతి దక్కింది కి రెండో బహుమతి,మైత్రి, లలిత కు మూడో బహుమతి శైలజకు బహుమతిని అందజేశారు. మహిళలకు సంప్రదాయాలు గుర్తుకు వచ్చేలా, ఇంటి ముందు ముగ్గులను వేసుకునే వారిని ప్రోత్సహించేలా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. సంక్రాంతి అంటేనే ముగ్గులు అని, మా గ్రామంలోని అక్క చెల్లెల కళ్లలో ఆనందం చూసేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని పోటీలని సర్పంచ్ తెలిపారు. మన సంస్కృతి,సంప్రదాయాలు గుర్తు చేసేలా ముగ్గుల పోటీలకు తరలివచ్చిన వారందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999